"అత్తగారి ఇంట్లో కోడలు ఆకులచాటు పిందెలా అణిగి మణిగి వుండాలి."

ఆ మాట వింటూనే విజయ పకపక నవ్వింది. మరి నవ్వలేక ఆయాసంతో రొప్పుతూ బలవంతానా నవ్వును దాచేసింది.

"నాన్నమ్మా ! ఓ నాన్నమ్మా ! ఆకుల చాటు పిందే ? ఆకులచాటు పిందే ?" అంటూ కిలకిల నవ్వింది.

"పెద్దంతరం చిన్నంతరం లేకుండా ఏమిటా ? యికిలింపు" సామానులు సర్దుతున్న సావిత్రమ్మ చిరుకోపంతో అంది.

"లేకపోతే చూడమ్మా ? నాన్నమ్మ మాటలు ... నేను అత్తవారింట్లో ఎలా మెలగాలో గంట నుంచీ బోధిస్తున్నదా ? అది చాలదన్నట్లు అదె ... అదె...ఆకులచాటు... హి ... హి...హీ ... పిందెలా గుండాలట." బలవంతానా నవ్వుని ఆపుకొని చెప్పింది విజయ.

సావిత్రమ్మ కూతురు వైపు చూసి ఓ నిట్టూర్పు విడిచి తిరిగి సామానులు సర్దడంలో మునిగిపోయింది.

"పిచ్చిపిల్ల ! ఎలావుంటావో ఏమో?" నాయనమ్మ మనుమరాలి ముందు భవిష్యత్తు ఆలోచిస్తూ అంది.



కొత్తకోడలు

కురుమద్దాలి విజయలక్ష్మి

తం సీడలు గుర్తు తెచ్చుకుంటూ అంది.

ఆ మాటలకు విజయ నవ్వుకుంటూ గదిలోకి వెళ్లిపోయింది.

"ఆడదానికి యింతనవ్వు మంచిది కాదు. పిచ్చి పిల్ల ! ఎలా వుంటుందో ఏమో ?" నాన్నమ్మ విజయ గురించి దిగులుగా అనుకుంది.

"దేనికయినా నాలుగు రోజులు అలవాటు అయితేసరి అన్నీ తెలిసివస్తాయి" సావిత్రమ్మ అంది నిర్లిప్తంగా.

"నాన్నమ్మా ! నువ్వు మొదట కాపురానికి వచ్చినప్పుడు ఆకులచాటు పిందెలానే వున్నావా ?" విజయ తెచ్చిపెట్టుకున్న అమాయకంతో అడిగింది.

"ఇంత అమాయకురాలివి ఎలా వుంటావో ఏమో ? యీ కాలం వలె ఆనాడు మేముండే వారమా ? అత్తగారు అంటే పెద్ద పులి అనుకొని భయపడి చచ్చేవాళ్లం. మొగుడితో పగలు మాట్లాడేదే లేదనుకో, నలుగురు పిల్లల తల్లులయింతరువాత పగలు పది మంది ఎదుటా ఎంతో అవసరం అయితే ఒక్క మాట మాట్లాడే వాళ్లం. ఈ కాలంలో లాగా మూడుముళ్లు పడుతూనే సినిమాలు షికార్లూనా ? అయ్యోరాత" నాయనమ్మ

విజయగురించి సావిత్రమ్మకు లోలోపల దిగులుగానే వుంది. పైకి గాంభీర్యంగా వుంది కాని... విజయమాటకు ముందు పగలబడి నవ్వటం ఆడ మగ ఎవరైనా సరే దబాయించి మాట్లాడటం. చిలిపి పనులు చేయటం అవతలి వాళ్లను టక్కరితనంతో ఏడ్పించటం, యీ లక్షణాలు అత్తవారింట్లో అపార్థాలకు

దారి తీయవచ్చు. యీ విషయాలు తప్పించి అన్నీ బాగానే వున్నాయి. చక్కగా పనీ పాట, వంటా పెట్టు. అవలీలగాచేసి పారేస్తుంది.

మరో గంటకు ప్రయాణంఅయి మర్నాడు వుదయానికి అత్త వారింట్లో కొత్త కోడలిగా కాపురానికి కాలు పెడుతుంది విజయ.

అంతకు రెండు రోజుల క్రితం నుంచీ నాన్నమ్మ ఆడ పిల్ల ముఖ్యంగా కొత్తకోడలికి వుండాల్సిన వినయ విధేయతల గురించి నూరి పోస్తూనే వున్నది.

"ఇదేం పూర్వకాలమా? ఓ పద్ధతిలో సంసారాలు నడుస్తాయా? మనం చెబితే వాళ్ళు వినేరోజులా?" సావిత్రమ్మ కూతురు గురించి లోలోపల అనుకుంది.

"అత్తవారిల్లు అంటే కాకులు దూరని కారడవా? జేమ్సుబాండ్ పిక్చరా? భయపడటానికి" విజయతల ఎగర వేస్తూ అనుకుంది.

"నాన్నమ్మా? ఆకులవాటు పిండే కదూ అన్నావ్ గుర్తుంది" అంటూ రిక్షా ఎక్కింది విజయ.

అత్తవారింట్లో అడుగుపెట్టిన విజయకు అంతా కొత్త కొత్తగా వుంది. తనకు తెలియకుండానే రవంత భయము, మౌనము ఆక్రమించుకున్నాయి విజయను.

అత్తగారిని మామగారిని అందరూ భయపడే వారే కనిపించారు ఆ ఇంట్లో.

మామగారి నోట్లోంచి పల్లెత్తు మాట కూడా వినపడదు. కాల్తే కనపడితే తప్ప ఆయన ఇంట్లోవున్నట్టు ఎవరికీ తెలియదు.

బావగారు మామగారికి డిటో. పోతే.... తోడికోడలు విమల ప్రతి దానికీ భయపడి పోతూ గాభరా పడుతూ వుంటుంది. ఉత్త పుణ్యానికి కంగారు.

భర్త సరేసరి అమ్మకు చిన్నకొడుకేమో గారాలు పోయి డబ్బు లాగుతుంటాడు సినిమాలకు సిగరెట్లకు షికార్లకు.

అన్నింటికన్నా విజయను ఆకర్షించింది అనవసరంగా అత్తగారికి ప్రాముఖ్యం. అతి వాగుడును.

పనిమనిషి ఓ పూట మానేస్తే మర్నాడు దానిని చూస్తూనే... "ఏమే అప్పలూ! నీ పెట్లో ఎవరి కొంప అంటుకుపోయింది. లేక తిన్నది అరగక అజీర్తి చేసిందా? రెస్టు తీసుకోవాలనిపించిందా? యివాళా రెస్టు తీసుకోలేకపోయావా? ఒక్క రోజులో ఏం బలం పట్టేను?" అంటూ... పనంతా పూర్తి అయి పనిమనిషి వెళ్ళేలోపల కామా ఫుల్‌స్టాపు లేకుండా లేకలేసూ్తనే వుంటారు. చివరకు అది వెళ్ళేటప్పుడు "ఎందుకే అప్పలూ! నిన్నరానిది?" అంటూ శాంతంగా అడగటం... అది. పిల్లవాడికి జ్వరం వచ్చింది అనంగానే... "అయ్యో, అయ్యో! జ్వరం వచ్చినవాడిని ఎలా వదలి రాబుద్ధయిందే? నీదసలు తల్లి ప్రాణమేనా అంట?" అంటూ నాలుగు చివాట్లువేసి "రేపు జ్వరం తగ్గితేనే పనిలోకి రా" అంటూ పంపిస్తారు.

విజయకు ఆ ఫార్సు చూస్తుంటే నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు. కాని మరొకటి అర్థం అయింది. అత్తగారు తాను అనుకున్నంత కఠినురాలుకారని బోళామనిషి అని.

ఓ రోజు రాత్రి... "సెవెంటీ యమ్. యమ్. ఇంగ్లీషు పిక్చర్‌కు వెళదామా?" అని భర్తను అడిగింది విజయ.

"అమ్మ నెలకు రెండు పిక్చర్లపైన చూస్తే వూరుకోదు పై నెల వెళ్ళుదాము" బుజ్జగింపుగా అన్నాడు కృష్ణమూర్తి.

"బాగుంది. మీ అమ్మగారు ఆర్డరు యిచ్చేసరికి ఆ పిక్చర్ తీసే మంటుంది. ఆవిడకు మీరు నచ్చచెప్పండి." గారాలు పోతూ అంది విజయ.

"అమ్మ తత్వం తెలిసి నాఅంతట నేను అడగను. నీవయినా నెమ్మదిగా మాట్లాడి అమ్మ మనసు ఒప్పించవచ్చు..." అంటూ అమ్మ గురించి గంట లెక్చరిచ్చాడు కృష్ణమూర్తి.

విజయ కసిగా పెదవి కొరుక్కుంటూ ఆలోచనలో పడిపోయింది.

"అత్తగారి మనసు కష్టంలేకుండా చెప్పిస్తే..." అంది.

"చాతయితే చూడు, ఒకేత్రాటిపై నడుస్తున్న యీ సంసారం కకావికలు కానీయకు, అదే నిన్ను కోరేది" అన్నాడు.

కృష్ణమూర్తి మాటలు కొరివిఖారంలా మండినా చిరునవ్వుతో "నేను అంత మూర్ఖురాలిని కాదు. మంచిగానే అత్తగారిచేత 'మీ యిద్దరు పిక్చర్‌కు వెళ్ళండి' అనిపిస్తాను" అంది.

"అప్పుడు నీఅంత తెలివిగలది ఎవరూ లేరని మారంచి బహుమతి యిస్తాను."

కృష్ణమూర్తి అనంగానే తల ఎగరవేసింది విజయ.

మామగారి పింఛను వంద, బావగారి జీతం అయిదు వందలు, భర్త జీతం ఆరు వందలు ఫస్టు తారీకు రాత్రేఅత్తగారి చేతిలో పోస్తారు. ఆ డబ్బుని గాద్రెజ్ బీరువాలో భద్రంచేసి ఇంటి ఖర్చులు దగ్గర నుంచీ మొగవాళ్ళ సొదరు ఖర్చు, సినిమాలు, సాయంత్రం పూలు అన్నీ ఆవిడయిష్టం ప్రకారం జరగాల్సిందేను.

"ఆరువందల జీతగాడు తన భర్త. మనసారా ఓ పిక్చర్ చూడాలంటే గతి లేదు ఛీ... ఛీ" అనుకుంది విజయ.

"ఛాలెంజి చేసినట్లు తన భర్త మాట్లాడారు. తాను ఓడి పోరాదు, సంసారం కకావికలు చేయటానికి తనేం మూర్ఖురాలా? దుర్మార్గురాలా మంచితనంతోనే సాధిస్తాను" అనుకుంటూ వంటగదికేసి నడిచింది.

అత్తగారు ఓ పక్క చపాతీలు వత్తుతూ అవతల వంటచేస్తూ వుండటం కనపడింది. ఒకేసారి రెండు పనులతో సతమతమయి పోతున్నది. విజయకు జాలివేసింది.

ఇంట్లో చెట్టంత యిద్దరు కోడళ్లను



దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి ఉబ్బసము (దమ్మ), బోద కాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు చర్మవ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా. దేవర,
టి. బి. రోడ్, పోన్ : 551. తెనాలి,
బ్రాంచి 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రా అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17

డా పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విద్యుత్ యంత్రములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రాహుల్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA

కొత్త కోడలు

పెట్టుకుని ఆవిడ శ్రమపడటం. అంతా తానే చేస్తానని గొప్పకా? లేక అతి మంచితనమా? అర్ధంకాలేదు.

"చపాతీలు నేను వత్తుతాను. వంట మీరు చూడండి అత్తయ్యగారూ" అంటూ పనిలో జొరపడింది. ఆవిడ వద్దు వద్దు అంటున్నా.

అత్తగారి మనస్తత్వం బాగా తెలుసుకోవాలంటే ఆవిడకు వీలయినంత దగ్గరకు పోవటమే అనుకుంది. గబగబ చపాతీలు వత్తి కాల్చటం మొదలు పెట్టింది మౌనంగా.

"చాలా చక్కగా చేస్తున్నావు. వంటబాగా తెలుసులాగుంది"

అత్తగారు అనంగానే విజయగుండె గుభేల్మంది. ఖర్మ రేపటినుంచీవంట కూడా చేయమంటుంది కామాలి. యిది ముందరి కాళ్లకు బందాలేమో ?

"నెమ్మదిగా వంట నేర్పుదామని అనుకుంటున్నాను. ఆ అవసరం లేదన్నమాట, వంట చాతయిన ఆడదానికి కష్టమే లేదనుకో!" అంటూ వంటలోనికష్ట సుఖాలు చెప్పటం మొదలు పెట్టింది అత్తగారు.

అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన కృష్ణమూర్తి "విజ్జీ"అంటూ కేక పెడితే ఓ సారి వెళ్లి వచ్చి తిరిగి చపాతీలు చేయటంలో పడిపోయింది. మరో పది నిమిషాలు ఆగి మళ్లీ పిలిచాడు కృష్ణమూర్తి విజయను.

'వాడు పిలుస్తుంటే వెళ్లవేమిటే, ఆ పని నేను చేసుకుంటాను వెళ్ళు" అంది అత్తగారు.

విజయ కదల లేదు. అప్పుడే ఒక చిలిపి వూహ కూడా కలిగింది.

"అదేదో ఇంగ్లీషు సినిమా యివాళతో వెళ్లిపోతోంది. వెళదామని అమ్మని అడుగు అంటున్నారు అత్తయ్యా! పదిరోజుల క్రితమే కదా సినిమా చూచాము. వద్దంటాను నేను" అంది విజయ ఎంతో సహజంగా.

ఆ మాట వింటూనే ఒక్క క్షణం ఆలోచించింది. వెంటనే "కిష్టా!"అంటూగట్టిగా కేకవేసి పిలిచింది.

విజయ ప్రాణాలు పైనే పోయాయి. తాను అబద్ధం ఆడినట్లు తెలిసిపోతుంది. భర్త హీనంగా...అత్తగారు చులకనగా చూస్తారు. భగవాన్ ఏం చేయాలి? లోలోపల కుంగిపోయింది.

"పిలిచావా అమ్మా ?" కృష్ణమూర్తి గుమ్మంలోకి వచ్చి అడిగాడు.

"అవునురా ? పిలిచాను. ఊ...కొత్తకొత్తని నేర్చుకుంటున్నావన్నమాట. విజయను మొదటి ఆట సినిమా చూపించి తీసుకురా. ఇంకా ఎందుకు నంచుంటావు. అవతల సినిమా మొదలవుతుందేమోత్వరగా బైలుదేరు" అత్తగారు ఆజ్ఞయిచ్చినట్లే అంది.

విజయ బిత్తరపోయింది. అనుకోని యీ పరిణామానికి.

"అమ్మా...?"అయోమయంగా అన్నాడు కృష్ణమూర్తి.

"ఒరేయి నన్నేమీ ప్రశ్నించకు, వెళ్లమన్నాను.వెళ్ళు నీకూ మళ్లీచెప్పాలా విజయా? పెద్దవాళ్లమాట అంటే లక్ష్యం లేదా ఏమి ? ఊ...వెళ్ళు"అందిగదమాయింపుగా.

పిల్లిలా యిరువురు అవతలికి జారుకున్నారు.

"అమ్మను ఎలా వప్పించావు విజ్జీ?"కృష్ణమూర్తి అడిగిందానికి ఎలా జవాబు యివ్వాలో తెలియలేదు విజయకు. "తరువాత చెబుతాను. నా మీద నిజంగా ప్రేమవుంటే అడగవద్దు" అంది. కృష్ణమూర్తి ఏమి అనుకున్నాడో తిరిగి ఏమీ ప్రశ్నించలేదు. విజయ సినిమా కోరిక తీరింది.

ఓ రోజు విమల "విజయా! అత్తగారిని ఏదయినా అడగాలంటే నాకు భయం. మా మేనత్తగారి అబ్బాయి యీ వూరు వచ్చాడు ఓ రోజు భోజనానికి పిలవాలని వుంది. కాని ఏం లాభం ?" అంది దిగులుగా.

"ఆ విషయం నాకు వదిలేయి అక్కా," అంది ధీమాగా విజయ.

విమల మేనత్త కొడుకు ఓ రోజు వాళ్లింటికి వచ్చాడు. అదీ సాయంత్రం అయిదు గంటలవేళ. ఆ సమయంలో ఇంట్లో అందరూ టిఫెన్ తినేవేళ.

ఉప్మా ప్లేట్లలో సర్దుతూ అత్తగారితో అంది విజయ "టిఫెన్ టైమ్‌కు వచ్చారు. టిఫెన్ పెట్టి పంపిస్తే సరి. ఏమంటారు అత్తయ్యా?"

"ఎప్పటినుంచో అనుకుంటున్నాను ఆ అబ్బాయిని భోజనానికి పిలవాలని. టిఫెన్ తిన్నావ్, పో అంటే బాగుంటుందా?" అంది అత్తగారు.

మొగవాళ్ళు భోజనాలు చేస్తున్న టైమ్‌లో విమల విజయతో అంది.

"విజయా! అత్తగారిమీద ఏమాత్ర

ప్రయోగించావో కాని నా కోరిక తీర్చావు. భలే గట్టిదానివి.''

విజయ చిరునవ్వు జవాబుగా చిందించింది.

కొంచెం రోజుల్లోనే విజయ అత్తగారి చేత మంచి వినయవిధేయతలు కలది అనిపించుకుంది. కాని... లోలోపల తాను అంత మంచి అత్తగారిని మోసపుచ్చుతున్నానని బాధ పడేది.

ఓ రోజు దూరపుచుట్టం ఒకామెతో అత్తగారు మాట్లాడుతూ కూర్చుంది. అటుగా వచ్చిన విజయ చెవుల్లో తన పేరు వినపడి గోడవక్క ఒదిగినుంచుంది.

''మీ చిన్నకోడలు ఉత్త గర్విష్టిది లాగుంది. పలకరిస్తే సరిగా పలకనేలేదు. ఇన్నేళ్ళు వచ్చి చెవులకా రింగులేమిటి? నా ముఖం? నువ్వయినా చెప్పకూడదటే? అయినా నీ అంతవి



హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్-V.34.140 TL

చెవిటిమేళముకు వింటుందా ?" ఆ వచ్చినావిడ యిలాగే యిష్టంవచ్చినట్లు వాగుతున్నది.

అత్తగారు ఏంజవాబు యిస్తుందో చూద్దామని విజయ అలాగే గోడకు అతుక్కుపోయి నుంచుంది. ఊఁ ... ఆఁ ... తప్ప అత్తగారి నోట్లోంచి ఒక్కపలుకు వూడి రావటంలేదు.

"కోడలు నీ మాట వినకపోతే కిష్టప్పచేత నాలుగు చివాట్లు వేయించరాదుటే; అయ్యోరామ. నీకే అంత తెలివి వుంటే నీ కోడలి ఆటలు ఎందుకు సాగుతాయి. దేనికయినా పెట్టిపుట్టాలి. పెద్దదాన్ని చెబుతున్నాను. డబ్బు దస్కం కాస్త జాగ్రత్త చేసుకో ఎందుకయినా మంచిది. ఆడదాని వంటిమీద బంగారం వుండటం ఎంతో రక్షణ. ఏదయినా నగలు చేయించుకో. ఆనక ఏమనుకొనీ లాభం లేదు." వచ్చినావిడ సలాహాయిస్తూ కూపీ తీస్తున్నది సంసారం గురించి.

"నేనూ అదే అనుకుంటున్నాను". అన్న అత్తగారి మాట విని విజయ నిర్ఘాంత పోయింది. అప్పటికప్పుడు వాళ్లదగ్గరకు వెళ్లి నాలుగూ దులిపేద్దామనుకుంది. యిలాటి కుచ్చితపు బుద్ధుల వాళ్లతో మాట్లాడేకన్నా కీలెరిగి వాత పెట్టటం మంచిదని నోరు మూసుకుంది. సమయం కోసం చూస్తూ,

ఆ మర్నాడు అత్తగారు నగల బత్తుడికి కబురుచేయటం చూచి ...

"పాపం కొడుకుల సంపాదనతో, వచ్చిన ఆవిడ నీతి కథతో అత్తగారు ఎంత జాగ్రత్త పడుతున్నది. సమయం రావాలి చెప్పకపోను. యింకానయం యిప్పటిదాకా మోసపొయ్యాను. అత్తగారు ఉత్త బోళా మనిషి కష్టసుఖాలు తెలిసినది అనుకున్నాను. అంతా నటన". అనుకుంది విజయ.

ఆ సాయంత్రం ఆ వూరిలోనే వున్న చిన్ననాటి స్నేహితురాలు సరళ వచ్చింది, విజయను చూడటానికి.

"మా అత్తగారు ఊరికి వెళ్లారు కాబట్టి నిన్ను చూడటానికి వచ్చాను. ఆవిడ వూళ్లో వుంటే గుమ్మం కదలనీయదు. మా వారు కూడా ఆవిడతో వెళ్లారు. ఎన్నాళ్ల నుంచో నిన్ను చూద్దామన్న నా కోరిక భగవంతుడు యీనాటికి తీర్చాడు." అంది సరళ.

"అదేమిటే సరళా! ఒక స్నేహితురాలిని చూడటానికి యింత ఏతనపడాలా?" ఆశ్చర్యంగా అంది విజయ.

సరళ ఓ నిట్టూర్పు విడచి... లోకంలో అందరూ మీ అత్తగారంత మంచి. మీవారంత ప్రేమగాను. నీ అంత అదృష్టంతోనూ పెట్టి పుట్టవద్దూ? మా ఇంట్లో తల నొప్పివస్తే పదిపైసల మాత్రకు, పావుగ్లాసు కాఫీకి గతిలేదు.

కాపురానికి వచ్చిన మొదట్లో అత్తగారి సంగతి తెలియక ఏదో చిన్నమాట అన్నాను. అది ఆవిడకు తప్పుగాతోచి ఆయనకు చాడీలు చెప్పి నన్ను కొట్టించింది. ఆ రాత్రి ఆయనతో మొరపెట్టుకున్న ఫలితం... మర్నాడు ఆయన మా అత్తగారితో "అమ్మా! సరళ నిన్ను నానా మాటలు అన్నదే ?" అని చెప్పారు. ఆవిడ తిట్లు. అప్పటినుంచీ ప్రతి చిన్న విషయానికీ నోరుమూసుకు వుండటం నేర్చుకున్నా. అయినా మధ్య మధ్య చివాట్లు తప్పటంలేదు. మనసు మార్చుకోలేక నిన్ను చూడటానికి దొంగచాటుగారావల్సి వచ్చింది." చెప్పింది సరళ.

విజయ తల గిర్రున తిరిగింది. సరళ చెప్పింది విని.

తరువాత యిద్దరూ ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. విజయ అత్తగారు మధ్యలో విజయను పిలిచి సరళకు కాఫీ టిఫెన్ పెట్టించింది. సరళ వెళ్లేటప్పుడు విజయ

ఏలూరులో అక్కినేని నాగేశ్వరరావు ప్రభృతుల సమక్షంలో నృత్యం చేసిన కుమారి శాంతరావు.

సరళకు బొట్టుపెట్టి తాంబూలము, పళ్లు యిచ్చింది.

"విజయా! నా ఉద్దేశ్యం మీ అత్తగారి గురించి అపార్థం చేసుకుంటున్నావు అని ... లోకంలో ఎందరో కోడళ్లు ఎన్నిరకాలుగానో బాధపడుతున్నారు. ప్రతి చిన్న విషయం సీరియస్‌గా తీసుకోని సుఖానికి దూరంకాకు." అని సరళ వెళ్లిపోయింది.

ముసలావిడ, అత్తగారి సంభాషణ విన్న దగ్గరనుంచి విజయ అత్తగారితో సరీగా మాట్లాడలేక పోతున్నది. సరళ వెళ్లిం తరువాతఆలోచిస్తూ అలాకూర్చుండిపోయింది.

"ఇంటి కర్చులు చూడబోతే అయిదొందలు దాటడంలేదు. మిగిలిన డబ్బు అత్తగారు ఏంచేస్తున్నట్లు? అన్నీ లెక్క ప్రకారం చేయాలి. అలా అని దేనికీ లోపంలేదు. పండక్కి చీరలు, సాయంత్రం పూలఖాతా. నెలకు రెండు సినిమాలు, వారానికి ఓ తీపి పిండివంట. ప్రతిపనీ యాంత్రికంగా జరిగి పోవాల్సిందే. తోడికోడళ్లుయిద్దరూ పెరట్లో కూరల పాదులకు నీళ్లు అవీ పోయడం క్రమం తప్పకుండా చేయాల్సిందే. అంతవరకే ఒకరూపాయి కావాలంటే లెక్క చెప్పాల్సిందే. అత్తగారి మనస్తత్వం ఏమిటి? అసలా ముసలావిడతో ఆ సోడీమాటలేమిటి? నగలు చేయించుకోవాలని "ఆ బుద్ధి ఏమిటి ?" విజయ దీర్ఘాలోచనకు చటుక్కున బ్రేక్ పడింది అత్తగారి పిలుపుతో.

విజయ లేచి అత్తగారి దగ్గరకు వెళ్లింది. నగల కేటలాగ్ పట్టుకుని బత్తుడు రెడీగా వున్నాడు. విమలకూడా అక్కడే వుంది.

"విమలా! విజయా! మీకు ఏరకం గాజుల జతకావాలో చూసి చెప్పండి"అంది.

"యీ రకం గాజులు యిలాటి నెక్‌లెస్ నాకు యిష్టం"వెంటనే అంది విమల.

"యిప్పుడు దేనికి?" అయోమయంగా అంది విజయ.

"తొందరగా చెప్పు, తరువాత మాట్లాడుకోవచ్చు" అనంగానే యాంత్రికంగా తనకు తోచిన మోడల్ చెప్పింది విజయ.

"ఏమయ్యా బత్తుడూ ? చూశావుగా మా కోడళ్ల సెలెక్షను. ఆ నగలు ధరిస్తే మరింత అందం రావాలి కోడళ్లకు" అంది అత్తగారు.

/ ఆ రోజంతా పరధ్యానంతో గడిపింది. విజయ. అత్తగారి గురించి తన ఆలోచన తప్పు

ఇంటింటి చిట్కాలు

మరకలు ఎలా పోతాయి ?

మరకలు

మనవద్దగల కొన్ని విలువైన బట్టలకు ప్రమాద వశాత్తు ఏదోమరకలు అవుతూ వుంటాయి. అట్లు మరకలు పడటంవలన ఆ బట్టలు అందవిహీనమవుతాయి. కనుక మరకలను తొలగించే విధానాలు తెలుసుకోవటం అత్యంత అవసరమై యున్నది.

*** లిప్‌స్టిక్ మరక :**

1. మరక చిన్నదైనచో కార్బన్‌టెట్రా క్లోరైడ్‌లో ముంచి మరకపై మెల్లిగా రుద్దిన చాలును.

2. మరకలకు రెండు చుక్కలు ఆలివ్ నూనెపూసి రుద్ది, పిదప కార్బన్‌టెట్రా క్లోరైడ్‌తో శుభ్రపరచిన మరక పోవును.

*** తాంబూలపు మరకలు :**

పొటాషియం పెర్మాంగనేటుకు కొద్దిగా నీటిని కలిపిన ఏర్పడు పూదారంగు ద్రావణము తాంబూలపు మరకలపై వేసి రుద్ది తర్వాత సబ్బుతో ఉతికిన మరక పూర్తిగా పోవును.

*** త్రుప్పు మరకలు :**

కొద్ది మరకలైతే నిమ్మరసం, ఉప్పు వేసి రుద్దిన పోవును.

పెద్దమరకలైతే కిర్సనాయిల్‌లో నానబెట్టి తేజహరికామ్లము రెండు చుక్కలు వేసి, వెంటనే బోరాక్సు పొడివేసి రుద్ది నీటిలో ఉతికి ఆరవేసిన మరకలు పోవును.

— జి లక్ష్మి కాంతం.

మందుగా తేనె

★ బజార్లో కొన్న తేనె కాకుండా, పట్టుతేనె రోజూ మధ్యాహ్నం కొంచెం ముఖానికి రాసి, 1 గంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగి వేయండి. ముఖంపైవున్న నలుపుమచ్చలు, మొటిమలు పోతాయ్.

★ ఉబ్బసంతో బాధపడేవాళ్లు రాత్రిపూట 1 కప్పు వేడినీటిలో 1 చెంచా తేనెవేసి నోరు పట్టే వేడి త్రాగండి.

★ పాటలుపాడేవాళ్లు, కంఠశ్రావ్యతకోసం 1 గంట ముందుగా 1 చెంచా స్వచ్ఛమైన తేనె పావు చెక్కనిమ్మకాయి రసంతో వారం రోజులు వాడితే గుణం కన్పిస్తుంది.

★ గుండెదడ, నీరసం వున్నవాళ్లు రోజూ ఉదయం భోజనంతోబాటు 4తు.తేనెవాడండి.

★ మలబద్ధకమున్నవాళ్లు రోజూ కాఫీకి బదులు 2 చెంచాలు తేనె వేన్నీళ్లల్లోవేసి త్రాగండి.

★ కళ్లకలకలు, మసకలు, వున్నవాళ్లు 1 స్పూను తేనెను 10 ని. 1 కప్పునీటిలో మరగబెట్టి కళ్లల్లో ఒకచుక్కవేయండి.

★ క్రొత్తతేనె, నీరుల్లిపాయ రసము కలిపి నెలకి వోసారి తలకి పట్టించి వెంటనే స్నానం చేస్తే నల్ల వెంట్రుకలు రావచ్చు.

—కె. సత్యనారాయణమూర్తి.

ఇల్లాలికి ప్రత్యేకం

★ అద్దం తళతళామెరవాలంటే, సున్నంరాసి, వెంటనే గుడ్డపెట్టి తుడిచేస్తే కొత్తదిలావుంటుంది.

★ ఏప్రిల్‌పూలాంటివి అతిగాతింటే, వాటిని కక్కించటం చాలా ముఖ్యం. గ్లాసెడు వెచ్చని నీళ్ళలో రెండు పెద్దచెంచాల ఉప్పువేసి త్రాగిస్తే పిల్లలకి వాంతి అవుతుంది.

★ పేస్టుఅయిపోంగానే, ట్యూబులు అవతల పారవేస్తాం. మూతగట్టిగా బిగించి కొంచెం వెచ్చ చేస్తే అవి మళ్ళీ నిండు ట్యూబులు లాగాకనిపిస్తాయి. ఇవి పిల్లలకి ఆడుకోటానికి యివ్వండి.

—శ్రీమతి వి. ప్రభామూర్తి.

అయింది. "పిచ్చిపిల్లల్లారా ఆకుల చాటు పిందెల్లాంటివారు మీరు. మీకేం తెలుసు?" అన్నమాట పదేపదే గుర్తుకు వస్తున్నది. మనసులో ఏవిషయము ఎంతకూ దాచుకోలేని విజయ అత్తగారి దగ్గరకు వెళ్లింది.

"మీరు నన్ను పొరపాటుగా అర్థంచేసుకోక ఒకటి అడుగుతాను నిజం చెప్పండి. నిన్న ఆ ముసలమ్మతో మీరు అన్నమాట విన్నాను. ఆవిడ అనే మాటలకు మీరెందుకు అడ్డం తగలలేదు?" అంది విజయ.

"ఆ ముసల్ది ఏదో దూరపు చుట్టరికం. గుణము, నోరు, కన్ను, దృష్టి ఏదీ మంచిది కాదు. పచ్చగా వుంటె ఓర్వలేక ఆ కాపురాన్ని కూల్చిందాకా నిద్రపోదు. ఆవిడ చూపు దేని మీదన్నా పడిందా అది భగ్నమండి పోవాల్సిందే. అందుకే నోరు మూసుకునిచల్లగా పంపించాను" అంది అత్తగారు.

అత్తగారి మాటలు వినంగానే విజయ కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తనుచాటుగా విన్న మాటలు చెప్పేసింది. అర్థంచేసుకోకుండా

కొత్త కోడలు

అడిగినందుకు పశ్చాత్తాపం ప్రకటించింది.

"అది నీతప్పు కాదు విజయా! ఒక్కోసారి మన చెవులు, కళ్లు మననే మోసగించుతాయి. ఓర్పుగా వున్నప్పుడు, అనుభవాలతో తల పండిన ప్పుడు మాత్రమే అన్నీ తెలుస్తాయి. నా మటుకు నాకు యీనాటికి ఎన్నో తెలిసాయి. చిన్నప్పుడే కాపురానికి వచ్చి అత్తగారి చేతిలో నానా బాధలు పడ్డాను. ఆయన చూడబోతే నోరులేని దేముడు. అనుభవించే రోజుల్లో మంచి వయసులో వున్నప్పుడు జీవితంలో ఏదీ అనుభవించలేదు. బాధలు తప్ప.

పుట్టెడు అప్పులుచేసి పోయారు అత్తగారు. అప్పులు ఎలా తీర్చామో, అబ్బాయిలిద్దరినీ చదివించి ఎలా పెద్దచేశానో దేముడికి ఎరుక. రత్నాలు లాంటి బిడ్డలను ముత్యాలలాంటి కోడళ్లను యిచ్చి భగవంతుడు యీనాటికి నా కోరిక తీర్చాడు.

యీ విషయంలో ఒక్కోసారి మీ కోరికలకు నేను అడ్డం తగలవచ్చుకాని ... నాకు మీకన్నా ఎవరు వున్నారు? అధిక ధరలు ఆకాశాన్ని అంటుతున్న యీ రోజుల్లో నలుగురు పిల్లల తల్లులయిన తరువాత దుబారా సంసారం అయితే మీకు మిగిలేది ఏమిటి? అందుకే సంసారం ఒక త్రాటిమీద నడిపిస్తూ పొదుపుగా వుండి పదివేలు దాచాను. దానిలో మీ నగలకు అయిదువేలు తీసాను."

మామూలు ప్రకారం ఆవిడ ధోరణిలో కామా పులిస్టాపులు లేకుండా చెప్పుకు పోయింది అత్తగారు.

"జీవితంలో మీ మాటకు ఎవరమూ జవదాటము అత్తయ్యా! యీ సంసారానికి మూలవిరాట్టు మీరు." అంది విజయ సంతోషము పశ్చాత్తాపము కలగా పులగంగా. "ఉత్త పిచ్చి పిల్లవు." అంటూ ప్రేమతో దగ్గరకు తీసుకుంది అత్తగారు విజయను.